Rachakonda Viswanatha Sastry, some say, is next only to Ko Ku in Telugu short story writing. He spent a lifetime writing about the trials and tribulations of the underdog and arguing on behalf of and bailing out kids thrown in jail during and after the Srikakulam movement. In spite of all that, Ra Vi Sastry turned out to be no better than a Neanderthal when it comes to feminist writers. When asked to comment on the upsurge in feminist poets, he made the following remarks:

"వీళ్ళ కన్నా ఇంట్లో వుండే గయ్యాళి తనాన్ని భరించ గలం"

"పనీ పాటా లేకుండా స్త్రీల హక్కులు అంటున్నారు"

"మధురవాణి (కన్యాశుల్కం) నిజంగా మధురమే! మధురవాణి ఫెమినిస్ట్ కాదు. ఈ గయ్యాళుళ్ళా కాకుండా, మధురవాణిలా ఫెమినిస్టులు వున్నా బాగుండేది"

Promptly came the following reply:

ఔను. మేం గయ్యాళులమే!

నిజమే - సందేహం లేదు. మేం గయ్యాళులమే
ఇంట్లో ఎవరి పోరాటం వాళ్ళదైనప్పటికంటే
అందరం కలిసినప్పటి అరుపు మరింత భీకరమే!

కానీ, కథకుల తిలకా! మేం విసిగి పోయాం
సారా ముసలమ్మ కంటె మరిదీ మాలక్ష్మి కంటే
Vietnam విమల కంటే మరింత విసిగి పోయాం!
మీదైన పోరులో వినయంగా మీ వెనక నిలబడితే
మేం వీరవనితలం, సహనమూర్తులం, శాంతిస్వరూపులం.
ఆ పోరు మీకంటే ఎక్కువగా మాదని తెలిసి
మీ వెనుక కాక సరసన నిలబడతామని అంటే
ఆ పోరాటంతో పాటు ఇళ్ళల్లో మీ మీద
మీ అభిజాత్యం మీద మీ అహంకారం మీద
యుద్ధం ప్రకటిస్తే అప్పుడు మేం గయ్యాళులం!
మీ చూపుల్లోని, మాటల్లోని, ప్రేమల్లోని
అసలర్థాలను ఆకలింపు చేసుకోవాలంటే
మేం గయ్యాళులం కాక తప్పదు, కాక తప్పదు

నూరేళ్ళ క్రితం మధురవాణి మృదువైన మందలింపులు
మీ దలసరి చర్మాలకు అననప్పుడు
మేం ఈటెల్లాంటి మాటలతోనే పొడుస్తాం.
మా గుండెల మీద కూర్చొన్నది
పురుషంకారపు పెద్ద పులి అని తెలిసాక కూడా
సుతి మెత్తగా ప్రేమ పలుకులు పలుకుతామా?

మేం గమ్యాళులమే కాదు, భయుంకర కాహలులం
ఐతే ఇంతవరకూ ఆ కాహలులను
మీ ఇష్టాయిష్టాలను బట్టి మీరే మ్రోగించారు.
మా శరీరాల మీద మీ స్పర్శ ముద్రించాలనే
మీ స్పర్శా తరంగాలను మీరే పట్టుకోవాలనే దురాశతోనే
ఇన్నాళ్ళు మమ్మల్ని కవితా వస్తువులుగా స్వీకరించారు.
ఇప్పుడు మాలో ఉప్పొంగే భావ తరంగాలను వినాలనే
కోరిక మీకు లేకున్నా, స్పర్శకూ చర్యకూ బదులుంటుంది.
ఇది కేవలం ఒక బదులు, ఒక ప్రతి చర్య మాత్రమే
నిజంగా మా ఆక్రోశమంతా అరుపైనప్పుడు
మా పేగుల్లో లుంగలు చుట్టుకున్న ఆర్తి ఆవేశమైనప్పుడు
ఈ భూమి కదిలేలా సమస్త ప్రకృతి పులకించేలా
ఆకాశంలో సగమంతా అరిచే ఆ అరుపులను
పిపీలకాది మూగ బాధ వినగలిగిన
మీ సున్నిత శ్రవనేంద్రియాలు వినగలిగితే -

(రా వి శాస్త్రి గారికి - జాలితో)

-Olga
8-11-92
Andhra Jyothi Daily

Acknowledgements to Sri Ari Sitaramayya for this posting on telusa